# పెన్ పవర్
## తెలంగాణ రౌండప్

సోమవారం | 27 అక్టోబర్ 2025 | పేజీలు 8



ప్రస్తుతం నాలా కన్వర్షన్ చేసిన స్థలంలో.. 2017లో రెవెన్యూ కూల్చివేతలు.. ఫైల్‌ఫోటో..



2017లో కూల్చివేతలు చేపడుతున్న అప్పటి విఆర్‌వో రజినికాంత్ (ప్రస్తుతం దుండిగల్ ఆర్ఐ)..ఫైల్‌ఫోటో..

# అధికారులే..! అక్రమార్కులైతే..?

## సర్వేలతో సానుకూలం..? నాలా కన్వర్షన్ లతో సమర్పణం..?

ప్రభుత్వ భూమిలో పుట్టుకొస్తున్న పట్టాభూమి.. "తిలాపాపం తలాపిడికెడు" అన్న చందంగా 329 ప్రభుత్వ భూమిలో కబ్జాల బాగోతం పతాక స్థాయికి చేరుకుంది..! ఒకరు 10 గుం. స్థలం ఆక్రమించి స్క్రాప్ దుకాణం..! మరొకరు 20 గుం. ఆక్రమించి కంటైనర్‌తో నర్సరీ వ్యాపారం..! ఇక 30 గుంటల కబ్జాదారుడు జానకి రామయ్య ఎంట్రీ త్వరలోనే ఉండబోతుందని స్థానికుల జోస్యం..! ఇందులో ప్రభుత్వ హెచ్చరిక బోర్డు పెట్టినప్పటికీ, రెండుచోట్ల అక్రమ నిర్మాణాలు చేపట్టగా.. గతంలో కూల్చివేసిన అధికారులే ఇప్పుడు సైలెంట్‌గా వ్యవహరించి, మహిళా తహశీల్దార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమికి, ఓ జిల్లా అధికారి ఫోన్ కాల్‌తో "నాలా కన్వర్షన్ చేయడం" తీవ్ర ఆరోపణలకు తావిస్తోంది.. 2023లో కుత్బుల్లాపూర్ తహశీల్దార్ కార్యాలయం నుండి, ఆర్ఐ సహా ముగ్గురు రెవెన్యూ సిబ్బందిని కలెక్టర్ సస్పెండ్ చేసినా..! అధికారుల్లో మార్పు రాకపోవడం శోచనీయం.. ఎలాగైనా కబ్జాలో ఉండటమే లక్ష్యంగా..! అధికారులను డబ్బుతో మేనేజ్ చేసి కబ్జాదారులు "ఎత్తులు.. పై ఎత్తులు" వేస్తున్నారని సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి..! **మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 26:**

- గాజులరామారంలో..! "చెలిమ"లో నీటిలా..! "ఊరుతున్న" పట్టా భూమి..!!
- సర్వే నెం.328 పట్టాభూమి పత్రాలతో.. 329 ప్రభుత్వ భూమికి ఎసరు..
- రెవెన్యూ అధికారుల సౌజన్యంతోనే, ప్రభుత్వ భూముల కబ్జాలకు శ్రీకారం..!
- 2017-2023-24లో మూడుసార్లు కూల్చేసిన కుత్బుల్లాపూర్ రెవెన్యూ..
- నాల్గవసారి ప్రభుత్వ బోర్డును తొలగించి మరీ.. కంటైనర్ ఏర్పాటు చేసుకున్న వైనం..
- సర్వే నెం.328 పట్టాభూమిలో ఉన్నదే ఎ.10.39 గుం.అదనంగా 7545 గ. కబ్జా..
- సముద్రంలా సర్వే నెం.329 ప్రభుత్వ స్థలం..! ద్వీపంలా సర్వే నెం.328 పట్టాభూమి..!!
- రీ సర్వేల పేరుతో కనుమరుగు అవుతున్న సర్కారు భూములు..
- పేరు మోసిన బిల్డర్(సిఎస్ఆర్) చేతిలో..! కీలు బొమ్మలుగా రెవెన్యూ అధికారులు..!
- తప్పుడు ఏడి సర్వే నివేదికలతో రూ.కోట్లు విలువైన 20 గుంటల భూమికి ఫెన్సింగ్..
- అధికారుల అవగాహనా రాహిత్యమా..? లేక అక్రమార్కులకు అమ్ముడు పోతున్నారా..?
- కుత్బుల్లాపూర్ గాజులరామారం సర్వే నెం. 329లో అక్రమార్కుల స్కెచ్ విజయవంతం..
- అదే స్థలంలో పలుమార్లు అక్రమ కట్టడాలను కూల్చివేసిన కుత్బుల్లాపూర్ రెవెన్యూ..!
- కంటైనర్ ఏర్పాటు చేసినా చర్యలు శూన్యం.. నాలా కన్వర్షన్‌తో కబ్జాకు దారి సుగమం..

- గత ఎమ్మార్వోలు చేయలేనిది..!ఓ మహిళా తహశీల్దార్ సాహసోపేత నిర్ణయం..?
- ఏడీ సర్వేలో పట్టాభూమిగా తేల్చి..! ప్రభుత్వ భూమికి నాలా కన్వర్షన్‌లు..?
- శాఖల సమన్వయంతో అధికారుల చేతివాటం..?కౌంటర్ దాఖలుకు మాత్రం దూరం..!
- అవగాహనలేని తహశీల్దార్ లతో..!పరాధీనం అవుతున్న ప్రభుత్వ భూములు..
- గాజులరామారం భూ మాఫియాలో.. అధికారులదే కీలకపాత్ర..?

-2లో



ప్రస్తుతం తహశీల్దార్ నాలా కన్వర్షన్ చేసిన, ప్రభుత్వ స్థలం ఇదే.. తాజా ఫోటో..

# రెవెన్యూ సౌజన్యంతో..! కూల్చేసిన అక్రమ నిర్మాణం పూర్తి..!

## బిల్డర్ నాగరాజు "శని-ఆదివారాలు" శరవేగంగా పనులు గృహప్రవేశానికి సిద్ధం..!

- బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో ఈనెల 11న దుండిగల్ రెవెన్యూ కూల్చివేతలు..
- ఆర్ఐ ఆధ్వర్యంలో 5 అక్రమ కట్టడాలు కూల్చివేసిన రెవెన్యూ సిబ్బంది..
- అధికారపార్టీ నేతను కలిసిన కబ్జాదారులు.. సదరు నేత ఆర్ఐకి సిఫార్సులు..
- ఆర్ఐ కనుసన్నల్లోనే కూల్చేసిన అక్రమ కట్టడాల్లో మళ్ళీ పనులు..
- నాగరాజు అనే ఓ అక్రమ నిర్మాణ దారుడు, శరవేగంగా పనులు, నిర్మాణం పూర్తి..
- ఇదే నిర్మాణానికి సమీపంలోనే గతంలో జీ+1 నిర్మాణం చేపట్టి రూ.40 లక్షలకు విక్రయం..?
- ప్రభుత్వ భూముల్లో ప్లాట్‌లు కొనుగోలు చేసి, ఇండ్లు నిర్మించడం- విక్రయించడం..!
- రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా, బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్న వైనం..
- ఈ వ్యవహారం అంతా బీఆర్ఎస్ గల్లీ లీడర్‌ల పెత్తనంతో అక్రమ కట్టడాల దందా..?

-3 లో



### మున్సిపల్ మంత్రిగా నాడు
# కేటీఆర్ విఫలం



**హైదరాబాద్ పెన్ పవర్:** ముస్లింల శ్మశాన వాటికలను నిర్మించాలని ప్రభుత్వాన్ని భారాస డిమాండ్ చేయడం తప్పుకాన ప్పుడు.. హిందూ ఆలయాల గురించి భాజపా మాట్లాడటం తప్పు ఎలా అవుతుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేటీఆర్ మాట్లాడిన రెండు వీడియోలను జతచేస్తూ ఆదివారం ఆయన ఈ మేరకు

-4 లో

# అధికారులే..! అక్రమార్కులైతే..?

## నిషేధిత జాబితాలో ఉన్న భూమికి.. నాలా కన్వర్షన్: ఆకుల సతీష్..



ఆకుల సతీష్.. నిజాంపేట్ కార్పొరేషన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు..

328 పట్టాభూమి పేరుతో..! 329 ప్రభుత్వ భూమిని నాలా కన్వర్శన్ చేయడంపై ఆకుల సతీష్ తీవ్రంగా స్పందించారు..! మరోవైపు నిషేధిత జాబితాలో ఉండగా, తప్పుడు సర్వేకు ప్రాధాన్యతిచ్చి, "నాలా కన్వర్శన్" చేయడం అధికారుల ధనార్జనకు నిదర్శనంగా ఆయన ఆరోపించారు.. కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం సర్వే నెంబర్ 329 లో విలువైన 2000 గజాల ప్రభుత్వ స్థలాన్ని..! సర్వే నెంబర్ 328 పట్టాభూమి పేరుతో ఆక్రమించుకోవడమే గాక, కాకుండా, తప్పుడు ఏడి సర్వే రిపోర్టు ఆధారంగా.. నిబంధనలకు విరుద్ధంగా కలెక్టర్ ఫోన్ కాల్‌తో నాలా కన్వర్శన్ చేసినట్లు సతీష్ ఆరోపించారు.. సుమారు రూ. 10 కోట్లు విలువైన 329 ప్రభుత్వ భూమిని నాలా కన్వర్షన్ చేయడాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.. ప్రభుత్వ భూమిని, ప్రైవేటు భూమిగా సృష్టించిన ఏడీ సర్వేయర్ శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని సతీష్ కోరారు..

## నాలా కన్వర్శన్‌కి..ఓ జిల్లా అధికారి ఫోన్ కాల్..? నిజమేనా..?

గాజులరామారం సర్వే నెం.328 పేరుతో, 329 ప్రభుత్వ భూమికి నాలా కన్వర్శన్ ప్రక్రియలో అధికారులు ససేమిరా అనడంతో..! ఓ జిల్లా అధికారి ఫోన్ కాల్‌తో "నాలా కన్వర్శన్" కథ సుఖాంతం అయినట్టు ఆరోపణలు వస్తున్నాయి.. దాదాపు 2017 నుండి 2023-24 వరకు (అప్పుడు విఆర్వో- ఇప్పుడు ఆర్ఐ) ఒకే అధికారి పలుమార్లు కూల్చేసిన ఆధారాలు ఉన్నప్పటికీ..! రెవెన్యూ అధికారుల బరితెగింపును ఏమనుకోవాలి..? అధికారులుగా అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అనుకోవాలా..? లేక తాము ఏం చేసినా ప్రశ్నించే వారు ఉండరనే అహంకారంగా భావించాలా..? ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ బాధ్యత పాలకులకైనా ఉండాలి కదా..! నెల నెలా ప్రభుత్వం నుండి, జీతాలు తీసుకుంటున్న భూ పరిరక్షకులే, భక్షకులుగా మారుతుంటే..! ప్రభుత్వ భూముల రక్షణకు ప్రజలు పాటు పడాల్సిన దుస్థితి నెలకొంది.. పైగా ఏదో ఒకరకంగా ఫిర్యాదు చేసినోళ్ళను, వార్తలు రాసినోళ్ళను ప్రలోభ పెట్టేందుకే ప్రయత్నించడం విశేషం.. అధికారులే సక్రమంగా పారదర్శకతతో విధులు నిర్వర్తించి ఉంటే..! ప్రభుత్వ భూములు ఇలా అన్యాక్రాంతం అవుతాయా..? ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ మను చౌదరి తక్షణమే చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు..




2023లో ప్రభుత్వ బోర్డు ఉన్నట్టు ఆధారాలు.. ఫైల్‌ఫోటో..







ఏదిఏమైనప్పటికీ రెవెన్యూ అధికారుల పనితీరు, ప్రజలకు ఆగ్రహం తెప్పించే విధంగానే ఉంటున్నాయి.. అధికారుల ముసుగులో అక్రమార్కులుగా వ్యవహరిస్తున్నారు.. గతంలో దుండిగల్ గండిమైసమ్మ మండల తహాశీల్దార్ మతీన్ ఒకే ప్రభుత్వ భూమిని ఇద్దరికి "నాలా కన్వర్శన్" ఘనత మతీన్‌కే చెల్లుబాటు అవుతుంది..227 ప్రభుత్వ భూమిలో నోటీసులిచ్చిన తహాశీల్దార్ మతీన్, భారీ మొత్తంలో లంచం స్వీకరించి, నేటికీ చర్యలు శూన్యం..బౌరంపేట్ 166, మల్లంపేట్ 170 లాంటి పలు ప్రభుత్వ భూముల ధారాదత్తంలో మతీన్ కీలకంగా సహకరించిన ఆధారాలు ఉన్నాయి.. కుత్బుల్లాపూర్‌లో తహాశీల్దార్‌లు కూడా తక్కువేమి లేరు.. ఓవైపు ముడుపులు, మరోవైపు నేతల పలుకుబడి, జిల్లా అధికారుల సిఫార్సులతో..! గాజులరామారంలో రూ.వందల కోట్లు విలువైన ప్రభుత్వ భూములు కబ్జాదారుల కబంధహస్తాల్లో బందీగా ఉన్నాయి.. కుత్బుల్లాపూర్‌లో రెవెన్యూ అధికారులు, సర్వేయర్‌ల అవినీతికి ఈ నాలా కన్వర్శన్ ప్రత్యేక నిదర్శనం.. ఈ 2000 గజాల ప్రభుత్వ భూమికి నాలా కన్వర్శన్ ప్రక్రియకు, బదిలీపై వెళ్ళిన మహిళా తహాశీల్దార్ ముగింపు పలికినట్టు సమాచారం..

మొదటి పేజి తరువాయి


కుక్కతోకకు గుండ్రాయి కట్టినా..! వంకర వంకరే..! అన్న చందంగా తయారైంది కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారుల తీరు.. గతంలో గాజులరామారం 307, 342, 329 ప్రభుత్వ భూముల కబ్జాల్లో ఆర్ఐ సహా ముగ్గురు విఆర్ఏలు, అక్రమార్కులతో ఒప్పందం కుదుర్చుకుని 2500 అక్రమ నిర్మాణాల వ్యవహారంలో కీలకపాత్ర పోషించారన్న ఆరోపణలపై.. 2023లో సస్పెన్షన్‌కు గురైన సంగతి తెలిసిందే..! అయినప్పటికీ ఆ తర్వాత వచ్చిన అధికారుల్లోనూ ఏ మాత్రం భయం లేకుండా..! బరితెగించి విధులు నిర్వర్తిస్తున్నారని, ఈ ప్రభుత్వ భూమికి "నాలా కన్వర్శన్" ప్రత్యేక ఉదాహరణ.. ప్రభుత్వ భూములు పరిరక్షించే ప్రత్యేక విభాగమైన రెవెన్యూ శాఖలో..! కొందరు అవినీతి అధికారుల చేతివాటానికి సర్కారు భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి.. అక్రమార్జనే ధ్యేయంగా, విధులు నిర్వర్తిస్తూ అవగాహనా రాహిత్యంతో వ్యవహరిస్తున్నారు.. అక్రమార్కుల బహిరంగ కబ్జాలకు.. రెవెన్యూ అధికారులే కీలక పాత్ర పోషిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు..! పట్టాభూముల పేరుతో ప్రభుత్వ భూమిలో పాగా వేస్తున్నారు.. అధికారులు కూల్చిన చోటనే కబ్జాదారులు తిష్ట వేస్తుంటే..! ముడుపులు పుచ్చుకుని చర్యలకు దూరంగా ఉండటం, కుత్బుల్లాపూర్ మండలం రెవెన్యూ అధికారులకు కొత్తేమి కాదు.. 2017 నుండి ప్రభుత్వ భూమిగా నిర్ధారించి కూల్చేసిన రెవెన్యూ అధికారులే..! మొన్నీమధ్యనే నాలా కన్వర్శన్ చేయడంపై, పలు అనుమానాలు వ్యక్తం అవుతున్న వైనంపై "పెన్ పవర్" ప్రత్యేక కథనం..



ప్రభుత్వ బోర్డును తొలగించి, అక్రమ నిర్మాణం.. రెవెన్యూ కూల్చివేతలు 2024.. ఫైల్‌ఫోటో..



రూమును కూల్చేశారని,329 ప్రభుత్వ భూమిలో కంటైనర్ ఏర్పాటు..




328 పట్టాభూమి చుట్టూ 329 ప్రభుత్వ భూమి.. సర్వే స్కెచ్‌ప్లాన్..

## కార్యాలయం దాత ప్రమేయం..! రుణం తీర్చుకున్న రెవెన్యూ..!

సర్వే నెం.329 ప్రభుత్వ భూమికి "నాలా కన్వర్శన్" వ్యవహారంలో తహాశీల్దార్ కార్యాలయం కట్టించిన దాత ప్రమేయం ఉన్నట్టు విమర్శలు వస్తున్నాయి.. అందుకే రెవెన్యూ అధికారులు కూడా, ఈ "నాలా కన్వర్శన్"తో దాతకు రుణం తీర్చుకున్నారని ఎద్దేవా చేసేవారు లేకపోలేదు..! 326 పట్టా భూమి పేరుతో, 307 ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన ఘనత కూడా ఉంది.. ఈ వ్యవహారంలో అప్పటి మహిళా తహాశీల్దార్, వక్రమార్గంలో జారీచేసిన ఎన్‌వోసి కీలకంగా మారింది.. జీహెచ్‌ఎంసి కూకట్‌పల్లి జోనల్ కార్యాలయం నుండి అపార్ట్‌మెంట్‌లకు అనుమతులు లభించడానికి, తహాశీల్దార్ ఎన్‌వోసి కీలక ఆధారంగా నిలిచింది.. అప్పట్లోనే సంబంధిత 329 ప్రభుత్వ భూమికి కూడా, గతంలోనే సదరు మహిళా తహాశీల్దార్, ఆధ్వర్యంలోనే పట్టా పాసు బుక్కులు జారీ చేశారని.. మరో మహిళా ఎమ్మార్వో ప్రస్తుతం "నాలా కన్వర్శన్" ప్రక్రియతో రుణదాతకు రుణం తీర్చుకున్నారని స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి..


పెన్ పవర్
తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు
PEN POWER DIGITAL
For the truths that never sleep
PEN POWER 24 NEWS

రెవెన్యూ కూల్చివేతలు

దుండిగల్ మండలం బౌరంపేట్‌లో అక్రమ కట్టడాలపై కొరడా..

దుండిగల్, పెన్ పవర్, అక్టోబర్ 11: ప్రభుత్వ భూమిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు కొరడా ఝళిపించారు.. దుండిగల్ మండలం బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో సర్వే నెంబర్ 576, 578 ప్రభుత్వ భూమిలో నిర్మించిన 5 బేస్మెంట్ నిర్మాణాలతో పాటు, ఒక స్లాబు నిర్మాణాన్ని రెవెన్యూ అధికారులు కూల్చివేశారు.. బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలోని ప్రభుత్వ భూమిలో 2007లో ప్రభుత్వం పేదలకు 60 గజాల ఇళ్ళ పట్టాలు మంజూరు చేసింది.. దీంతో కాలం చెల్లిన పట్టాల పేరుతో, ఖాళీ స్థలాలు కబ్జా చేస్తున్నారనే ఫిర్యాదు మేరకు, శనివారం దుండిగల్ తహశీల్దార్ మతీన్ ఆదేశాలతో స్థానిక ఆర్‌ఐ రవికుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది సల్మాన్, జితేందర్, జేసిబితో వెళ్ళి కూల్చివేతలు చేపట్టారు.. 5 బేస్మెంట్ నిర్మాణాలతో పాటు 60 గజాల్లో నిర్మించిన స్లాబు నిర్మాణంపై చర్యలు తీసుకున్నట్లు ఆర్‌ఐ రవికుమార్ తెలిపారు.. కూల్చివేసిన ప్రతి అక్రమ నిర్మాణం మళ్ళీ మళ్ళీ నిర్మించడం పరిపాటిగా మారిందని, మరోసారి నిర్మాణాలు చేపడితే కేసులు నమోదు చేస్తామని ఆర్‌ఐ రవికుమార్ హెచ్చరించారు..

ఈనెల 11న రెవెన్యూ కూల్చివేతల, పెన్ పవర్ దినపత్రికలో వార్తా కథనం..

# రెవెన్యూ సౌజన్యంతో..! కూల్చేసిన అక్రమ నిర్మాణం పూర్తి..!

## బిల్డర్ నాగరాజు "శని-ఆదివారాలు" శరవేగంగా పనులు గృహప్రవేశానికి సిద్ధం..!

- బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో ఈనెల 11న దుండిగల్ రెవెన్యూ కూల్చివేతలు..
- ఆర్‌ఐ ఆధ్వర్యంలో 5 అక్రమ కట్టడాలు కూల్చివేసిన రెవెన్యూ సిబ్బంది..
- అధికారపార్టీ నేతను కలిసిన కబ్జాదారులు.. సదరు నేత ఆర్‌ఐకి సిఫార్సులు..
- ఆర్‌ఐ కనుసన్నల్లోనే కూల్చేసిన అక్రమ కట్టడాల్లో మళ్ళీ పనులు..
- నాగరాజు అనే ఓ అక్రమ నిర్మాణ దారుడు, శరవేగంగా పనులు, నిర్మాణం పూర్తి..
- ఇదే నిర్మాణానికి సమీపంలోనే గతంలో జీం1 నిర్మాణం చేపట్టి రూ.40 లక్షలకు విక్రయం..?
- ప్రభుత్వ భూముల్లో ప్లాట్‌లు కొనుగోలు చేసి, ఇండ్లు నిర్మించడం- విక్రయించడం..!
- రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా, బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్న వైనం..
- ఈ వ్యవహారం అంతా బీఆర్ఎస్ గల్లీ లీడర్‌ల పెత్తనంతో అక్రమ కట్టడాల దందా..?


ఈనెల 11న కూల్చేసిన, నాగరాజు అక్రమ నిర్మాణంలో శరవేగంగా పనులు.. శనివారం ఇలా..


ఈనెల 11న కూల్చేసిన నాగరాజుద బేస్మంట్ నిర్మాణం..

బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో కొత్తగా ఓ ముగ్గురి పెత్తనంతోనే అక్రమ కట్టడాలు జోరందుకుంటున్నాయని సమాచారం.. అవసరమైతే, వాళ్ళపై, వీళ్ళపై ఆరోపణలు చేస్తూ, నలుగురిని కూడగట్టుకుని..! తమ పాచికలు ఫలించే నాయకుని పలుకుబడితో అధికారులను కట్టడి చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.. ఆ ముగ్గురు నిజానికి బీఆర్ఎస్ అభిమానులుగా చెబుతున్నారు.. అయినప్పటికీ, అధికార కాంగ్రెస్ పార్టీ నేత వద్దకు వెళ్ళి, లేఅవుట్ ప్లాట్‌ల పేరిట, ఆ కాంగ్రెస్ నాయకునితో మొరపెట్టుకున్నారు.. ఇదంతా వాళ్ళు చేస్తున్న దందాలో భాగమే అంటూ సర్వత్రా విమర్శలు వస్తున్నాయి..


ఈనెల 11న కూల్చేసిన బేస్మంట్‌ను మళ్ళీ నిర్మించినది చూడవచ్చు..

## క్రయవిక్రయాలే లక్ష్యంగా.. అక్రమ కట్టడాలు..

దుండిగల్ మండలం బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో సర్వే నెం.576 ప్రభుత్వ భూమిలో పేదల కోసం, ప్రభుత్వం సుమారు 500 పైచిలుకు పట్టాలు మంజూరు చేసింది.. అయినప్పటికి 18 ఏళ్ళనాటి లేఅవుట్‌లో కొందరు ఖాళీ స్థలాలు కబ్జా చేస్తుంటే.. మరికొందరు నిరుపయోగంగా పడున్న ప్లాట్లను, పట్టాలు ఉన్నప్పటికి, బౌరంపేట్ వైపు కన్నెత్తి చూడని వారి ప్లాట్‌లను ఎంచుకుని, దొంగ పట్టాలు సృష్టించి విక్రయించే ముఠాలు కూడా ఉన్నట్టు సమాచారం.. ఈ వ్యవహారంలో చర్యలకు వచ్చిన రెవెన్యూ అధికారులను అడ్డుకుని, ముడుపులు అప్పగించి, తిరిగి పంపించడం ఒకవంతైతే.. అధికారపార్టీ నేతవద్దకు అక్రమ నిర్మాణ దారులతో వెళ్ళి, లేఅవుట్‌లో పేదల ఇళ్ళుగా బుకాయించి, సిఫార్సులు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి..

- మిగతా 4లో...

**దుండిగల్, పెన్ పవర్, అక్టోబర్ 26:** దుండిగల్ రెవెన్యూ అధికారుల అలసత్వంతో అక్రమ నిర్మాణ దారులు బరితెగించి వ్యవహరిస్తున్నారు.. 2007 నాటి కాలం చెల్లిన ఇందిరమ్మ పట్టాల మాటున, కొందరు దందాలు కొనసాగిస్తున్నారు.. పేదలను సాకుగా చూపించి లక్షల వ్యాపారం చేస్తున్నట్లు వినికిడి.. ఏ ఎండకు ఆగొడుగు పడుతున్న కొందరు.. నాడు బీఆర్ఎస్ లీడర్‌ల సిఫార్సులతో పబ్బం గడుపుకున్న కబ్జాదరులు, ఇప్పుడు ఓ కాంగ్రెస్ నేత ఇంటి చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.. ఈనెల 11న (అక్టోబర్ 11న) దుండిగల్ రెవెన్యూ అధికారులు ఆర్‌ఐ రవికుమార్ ఆధ్వర్యంలో జేసిబితో వెళ్ళి, అట్టహాసంగా 5 అక్రమ కట్టడాలను పాక్షింగా కూల్చేశారు.. ఇదంతా పత్రికల్లో వస్తున్న వార్తా కథనాల కోసం రెవెన్యూ "ఫోటోషూట్" చర్యల్లో భాగంగానే కూల్చివేతలు చేపట్టినట్టు 24 గంటల్లో స్పష్టమైంది.. కూల్చిన నిర్మాణాలు మొత్తం మరుసటి రోజే పనులు ప్రారంభించారు.. ఈ విషయాన్ని అక్టోబర్ 15 నుండి సంబంధిత ఆర్‌ఐ రవికుమార్ దృష్టికి తీసుకెళ్ళినా చర్యలు శూన్యం.. పైగా ఫిర్యాదులు వచ్చినందునే తాము కూల్చివేతలకు వస్తున్నామని..! లేకపోతే తమకు అవసరం లేదని దుండిగల్ ఆర్‌ఐ రవికుమార్ కబ్జాదారులతో చెప్పడం అధికారుల అవినీతికి నిదర్శనం..

# రెవెన్యూ సౌజన్యంతో..! కూల్చేసిన అక్రమ నిర్మాణం పూర్తి..!

## ఎవరీ మేస్త్రి(బిల్డర్ ) నాగరాజు..?

ఈనెల అక్టోబర్ 5న రెవెన్యూ అధికారులు అట్టహాసంగా, కూల్చేసిన అక్రమ కట్టడాల్లో ఒకటి నాగరాజు అనే వ్యక్తికి చెందినది.. సదరు వ్యక్తి నాగరాజు 60 గజాల ఖాళీ స్థలాలు కొనుగోలు చేసి, నిర్మాణం చేపట్టి రూ.లక్షల్లో విక్రయిస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి.. ఈ నెల 11న కూల్చేసిన వాటిలో ఒకటి నాగరాజు మేస్త్రికి చెందిన నిర్మాణానికి దగ్గరలోనే గతంలో, జీ౦1 నిర్మాణం చేపట్టి, సదరు బిల్డింగ్‌ను రూ.40 లక్షలకు విక్రయించినట్లు స్థానికుల ఆరోపణ.. ప్రస్తుతం నిర్మిస్తున్నది కూడా అమ్మకానికి సిద్ధంగా పెట్టి, సోమవారం గృహ ప్రవేశానికి, శరవేగంగా పనులు చేస్తున్నట్లు తెలుస్తుంది.. సదరు నిర్మాణం త్వరితగతిన పూర్తిచేసి, విక్రయించేందుకు, సిద్ధం అవుతున్నట్టు స్థానికులు ఆరోపించారు..

దుండిగల్ రెవెన్యూ అధికారుల విధులు అలంకార ప్రాయంగా తయ్యారయ్యాయి.. మండలంలో అక్రమార్కులకు సహకరించే ధోరణితోనే విధులు నిర్వర్తించడం పరిపాటిగా తయారైంది.. స్వయంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆదేశాలను అయినా..! మల్కాజిగిరి ఆర్డీవో ఆదేశాలను అయినా, లెక్కచేయరు..! మరో బాధ్యతా రహిత విషయం ఏమిటంటే ఆర్ఐ రవికుమార్‌కి ఏమి పట్టనట్టు, పత్రికా విలేఖరులు ఫిర్యాదులు చేస్తున్నారు, అందుకే చర్యలు తీసుకుంటున్నామని, చెప్పడం గమనార్హం.. నిర్మాణ దారులతో ఒప్పందం కుదుర్చుకుని, రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే ఈ అక్రమ నిర్మాణాల దందా కొనసాగుతుందని, స్పష్టమవుతుంది..

## ఈనెల 11న రెవెన్యూ అధికారులు కూల్చేసిన అక్రమ నిర్మాణాలు..













## మున్సిపల్ మంత్రిగా నాడు
# కేటీఆర్ విఫలం

- మొదటి పేజి తరువాయి

'ఎక్స్'లో పోస్టు చేశారు. పదేళ్లు మున్సిపల్ మంత్రిగా పనిచేసిన కేటీఆర్ ఆ శాఖ మంత్రిగా ఎలా వైఫల్యం చెందారో హైదరాబాద్‌లో ఒక్క వర్షం కురిస్తే తెలిసిపోతుందన్నారు. కేటీఆర్‌కు జూబ్లీహిల్స్ అంటే బంగళాలు మాత్రమే కనిపించాయని.. భారాస పాలనలో అభివృద్ధి చేసినట్టు నటించారనే విషయం అక్కడి బస్తీల ప్రజలకు అర్థమైందని సంజయ్ పేర్కొన్నారు.

## చాట్ జీపీటీతో సరుకులు కొనొచ్చు! యూపీఐ యాప్ ఓపెన్ చేయకుండానే..



హైదరాబాద్ పెన్ పవర్:జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విపరీతంగా అభివృద్ధి చెందుతోంది. 2023లో ఏఐ చాట్ బాట్ మన మాటలకు స్పందించడం చూశాం. 2024లో ఏఐ ఫొటోలు, వీడియోలను జనరేట్ చేసింది. ఇప్పుడేమో మనకోసం కిరాణా సామాన్లను ఆర్డర్ చేసి, పేమెంట్స్ చేసేలా ఏఐ డెవలప్ అయ్యింది. చాట్‌జీపీటీ ద్వారా యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) పేమెంట్స్ చేసేందుకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా.. ఓపెన్ ఏఐ, ఫిన్‌టెక్ సంస్థ రేజర్‌పేతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ప్రస్తుతం ఇది పైలట్ ప్రాజెక్ట్‌గా మొదలైంది. కొన్ని రిపోర్ట్స్ ప్రకారం.. ప్రస్తుతం యాక్సిస్ బ్యాంక్, ఎయిర్?టెల్ పేమెంట్స్ బ్యాంక్‌తో పాటు ఈ కామర్స్ ఫ్లాట్‌ఫామ్ బిగ్ బాస్కెట్ ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యాయి. ఇదెలా పనిచేస్తుందంటే.. ముందుగా మనకు కావాల్సిన కిరాణా సామాన్ల లిస్ట్‌ని చాట్‌జీపీటీకి చెప్పాలి. అది ఆ ప్రొడక్ట్స్ బిగ్‌బాస్కెట్‌లో ఉన్నాయా? లేవా? అని చెక్ చేస్తుంది. ఒకవేళ ఉంటే వాటి ధరలు, క్వాంటిటీని డిస్‌ప్లే చేస్తుంది. లేకపోతే.. ఆల్టర్నేట్ ప్రొడక్ట్స్ గురించి చెప్తుంది. మనం 'ఓకే' అంటే ప్రొడక్ట్స్‌ని కార్ట్‌లోకి యాడ్‌చేసి అదే యూపీఐ ద్వారా పేమెంట్ కూడా చేసేస్తుంది. ఈమధ్య యూపీఐ తీసుకొచ్చిన "రిజర్వ్ పే" ఆధారంగా ఇది పనిచేస్తుంది. దీని ద్వారా ప్రత్యేకంగా ఒక మర్చంట్ కోసం కొంత ఫండ్‌ను రిజర్వ్ చేసుకోవచ్చు. ఆ ఫండ్ నుంచి చాట్‌జీపీటీ మర్చంట్‌కు పేమెంట్ చేసేస్తుంది. దీనివల్ల చాలా టైం ఆదా అవుతుంది.

## డీసీపీ చైతన్యపై కత్తితో దాడి చేసిన క్రిమినల్ ఇతడే!



- హైదరాబాద్‌లో డీసీపీ చైతన్యపై కత్తితో దాడి చేసిన దొంగ
- నిందితుడు పాత నేరస్థుడు ఒమర్ అన్సారీగా గుర్తింపు
- ఆత్మరక్షణ కోసం రెండు రౌండ్లు కాల్పులు జరిపిన డీసీపీ
- కడుపు, చేతిలోకి దూసుకెళ్లిన బుల్లెట్లు.. నిందితుడి పరిస్థితి విషమం
- ఒమర్‌పై గతంలోనే 20 కేసులు, రెండుసార్లు పీడీ యాక్టులు
- చాదర్‌ఘాట్ వద్ద సెల్ ఫోన్ దొంగతనం అడ్డుకోబోగా ఘటన

హైదరాబాద్ పెన్ పవర్: హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్‌పై కత్తితో దాడి చేసిన దొంగను పాత నేరస్తుడు ఒమర్ అన్సారీగా గుర్తించారు. దొంగతనాన్ని అడ్డుకోబోయిన డీసీపీపైనే అతడు దాడికి తెగబడటంతో, అధికారి ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన నిందితుడి పరిస్థితి విషమంగా ఉంది. నగరంలో శాంతిభద్రతల పరిస్థితికి ఈ ఘటన అద్దం పడుతోంది.వివరాల్లోకి వెళ్తే, చాదర్‌ఘాట్ విక్టోరియా గ్రౌండ్ వద్ద ఆటోలో ప్రయాణిస్తున్న వారి నుంచి ఇద్దరు దొంగలు సెల్ ఫోన్లు లాక్కోవడానికి ప్రయత్నించారు. అదే సమయంలో అటుగా వెళ్తున్న డీసీపీ చైతన్య కుమార్ ఇది గమనించి, వెంటనే తన గన్‌మెన్‌ను వారి వద్దకు పంపారు. అయితే, దొంగల్లో ఒకడైన ఒమర్ అన్సారీ గన్‌మెన్‌పై కత్తితో దాడికి యత్నించాడు.వెంటనే స్పందించిన డీసీపీ చైతన్య కుమార్ అడ్డుకోగా, నిందితుడు ఆయన్ను పక్కకు తోసేసి, ఆయనపై కూడా కత్తితో దాడి చేసేందుకు ముందుకొచ్చాడు. ఈ అనూహ్య పరిణామంతో అప్రమత్తమైన డీసీపీ, తన సర్వీస్ రివాల్వర్‌తో ఒమర్‌పై రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఒక బుల్లెట్ చేతికి, మరొకటి కడుపులోకి దూసుకెళ్లడంతో అతడు అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.పోలీసుల విచారణలో నిందితుడు ఒమర్ అన్సారీ ఒక పాత నేరస్థుడని తేలింది. అతనిపై ఇప్పటికే నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో 20కి పైగా కేసులు నమోదయ్యాయి. గతంలో రెండుసార్లు పీడీ యాక్ట్ కూడా ప్రయోగించారు. ఉన్నతాధికారిపైనే దాడికి తెగబడటం నగరంలో కలకలం రేపింది.

# జనాలకు గొప్ప గుడ్ న్యూస్.. బంగారంపైనే కాదు.. వెండిపైనా రుణాలు



హైదరాబాద్ పెన్ పవర్:బంగారం ధరలు రికార్డు స్థాయిలో ఉండగా, ఇప్పుడు వెండి కూడా అదే లిస్టులో చేరింది. ఇప్పటివరకు బ్యాంకులు కేవలం బంగారం మీదనే రుణాలు ఇస్తూ వచ్చాయి. అయితే తాజాగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై వెండి పైన కూడా రుణాలు పొందే అవకాశం ఉండబోతోంది. ఇది సాధారణ ప్రజలకు, ముఖ్యంగా రైతులు, చిన్న వ్యాపారస్తులకు గొప్ప ఉపశమనం.

**బ్యాంకు రుణాలకు వెండి కూడా తాకట్టు**

ఆర్బీఐ తాజా మార్గదర్శకాల ప్రకారం, 2026 ఏప్రిల్ 1 నుంచి బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు , ఇతర ఫైనాన్స్ సంస్థలు వెండిని కూడా తాకట్టు తీసుకోవచ్చు. అంటే బంగారం లాగా వెండి నగలు లేదా నాణేలు ఇచ్చి రుణం పొందవచ్చు. బ్యాంకింగ్ రంగంలో ఇది ఒక కొత్త మైలురాయిగా నిలవనుంది.

**రైతులు, చిన్న కంపెనీలకు ఉపశమనం**

ప్రస్తుతం వ్యవసాయం, చిన్న - మధ్యతరహా పరిశ్రమలు రంగాల్లో రూ. 2 లక్షల వరకు కోలాటరల్ లేకుండా రుణాలు అందిస్తున్నారు. కానీ ఇప్పుడు వారు స్వచ్ఛందంగా వెండి తాకట్టు పెట్టి రుణం పొందవచ్చు. బ్యాంకులు దీనిని బలవంతంగా చేయలేవు అని ఆర్బీఐ స్పష్టంచేసింది. గతంలో కోలాటరల్ లేని రుణ పరిమితి రూ. 1.6 లక్షలుగా ఉండగా, 2024 డిసెంబర్‌లో దాన్ని రూ. 2 లక్షలకు పెంచారు. వెండిపై రుణ పరిమితులు రేషియో)ఆర్బీఐ కొత్త నిబంధనల ప్రకారం వెండి విలువ ఆధారంగా రుణ పరిమితులు ఇలా ఉంటాయి

**రుణ మొత్తంగరిష్ట రుణ పరిమితి** (LTV **రేషియో)**


రూ. 2.5 లక్షల లోపు - 85% వరకు
రూ. 2.5 %–% 5 లక్షల మధ్య– 80% వరకు
రూ. 5 లక్షలకు మించి - 75% వరకు

ఒక వ్యక్తి గరిష్టంగా 10 కిలోల వెండి నగలు లేదా 500 గ్రాముల నాణేలు తాకట్టు పెట్టవచ్చు. బులియన్‌పై రుణం లేదు %–% కేవలం నగలు/నాణేలు మాత్రమే

వెండి బార్లు, ఈటీఎఫ్‌లు , లేదా మ్యూచువల్ ఫండ్స్‌పై రుణాలు ఇవ్వరని ఆర్బీఐ స్పష్టంచేసింది. కేవలం వెండి నగలు, నాణేలు మాత్రమే తాకట్టు ఇవ్వవచ్చు. టియర్ 3 %ఽ% 4 అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకులు కూడా ఈ రుణాలను అందించవచ్చు.

నిల్వ, వేలం, పారదర్శకతపై కఠిన నియమాలు ఈ కొత్త రుణాలకు సంబంధించి ఆర్బీఐ కఠిన నియమాలను రూపొందించింది. వెండి తనిఖీ సమయంలో రుణగ్రాహకుడు తప్పనిసరిగా హాజరై ఉండాలి. వెండి బరువు, విలువను ఖచ్చితంగా రికార్డు చేయాలి. రుణం చెల్లించకపోతే వేలం విధానం ముందుగానే ఒప్పందంలో స్పష్టంగా పేర్కొనాలి. వెండి నష్టం జరిగితే రుణ సంస్థ తప్పనిసరిగా పరిహారం ఇవ్వాలి.వెండి ధరల పెరుగుదల మధ్య కీలక సంస్కరణ2025లో వెండి ధరలు భారీగా పెరుగుతుండటంతో, RBI ఈ నిర్ణయం తీసుకుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇది రుణ విధానంలో పారదర్శకతను పెంచి, చిన్న వ్యాపారాలు మరియు రైతులకు తక్కువ వడ్డీకే నిధులను సమకూర్చుకోవడానికి సహాయకారిగా ఉంటుంది.ఈ కొత్త వ్యవస్థ 2026 ఏప్రిల్ 1 నుండి అమలులోకి రానుంది. బంగారం పైన లాగే వెండి పైన కూడా రుణాలు ఇవ్వడం వల్ల ప్రజలకు ఆర్థిక వెసులుబాటు లభించనుంది.

## టెక్నాలజీ: బంగారం అసలైనదా.. నకిలీదా? ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు !




హైదరాబాద్ పెన్ పవర్:ఇది డిజిటల్? యుగం. ఏ పనైనా చిటికెలో అయిపోతుంది. అన్ని రంగాల్లోనూ టెక్నాలజీ అంత డెవలప్ అయింది. ప్రస్తుతం పండుగలు, పెండ్లిళ్ల సీజన్? కావడంతో అందరి దృష్టి షాపింగ్స్, ఆఫర్ల మీదే ఉంది. ప్రస్తుతం బంగారం ధర లక్షల్లో ఉన్నా పసిడి ప్రియులు మాత్రం ఏమాత్రం వెనకడుగు వేయకుండా కొనేస్తున్నారు. అయితే మీరు కొనే ప్రొడక్ట్? కొన్నిసార్లు నకిలీది కావొచ్చు. అలాంటప్పుడు దాన్ని తెలుసుకోవడం ఎలా? దీనికీ టెక్నాలజీని ఉపయోగించొచ్చు.

అందుకోసం బ్యూరో ఆఫ్? ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) వారి 'బిఐఎస్? కేర్? యాప్?' ద్వారా తెలుసుకోవచ్చు. ముందుగా యాప్? ఓపెన్ చేసి బిఐఎస్? హాల్ మార్క్? గుర్తును సెర్చ్? చేయాలి. తర్వాత అసలైన నగలపై ఉన్న బిఐఎస్ ట్రయాంగిల్ లోగో, 22కె లేదా 18కె వంటి క్యారెట్ విలువ, నగల వ్యాపారి ప్రత్యేక కోడ్?ను తనిఖీ చేయాలి. యాప్? ఓపెన్ చేసి వెరిఫై %ఎఖ×ణ% అంటే హాల్ మార్క్? యూనిక్? ఐడెంటిఫికేషన్? అనే ఆప్షన్? సెలక్ట్ చేయాలి. ఆ తర్వాత నగలపై ముద్రించిన 6 అంకెల కోడ్?ను ఎంటర్ చేయాలి. లేదా స్కాన్ చేయాలి. దాంతో కొన్ని సెకన్లలోనే నగల వివరాలన్నీ స్క్రీన్? మీద కనిపిస్తాయి. అందులో నగల వ్యాపారి పేరు, హాల్ మార్క్, క్యారెట్ విలువ వంటివన్నీ తెలుస్తాయి. యాప్ డేటా డైరెక్ట్?గా బిఐఎస్? సర్వర్?కు లింక్? అయి ఉంటుంది. దాంతో సెక్యూరిటీకి నో ప్రాబ్లమ్?.

**ప్రమోషన్లకు చెక్!**

వాట్సాప్?.. ఇది కేవలం మెసేంజర్ మాత్రమే కాదు. ఎంతోమంది రకరకాల పనుల కోసం ఉపయోగపడుతోంది. అందుకే వ్యాపార సంస్థలు, బ్యాంకింగ్? సెక్టార్?లు కూడా వాట్సాప్?ను వాళ్లకు అవసరమైన విధంగా వాడుకుంటున్నాయి. వాటిలో ముఖ్యంగా ప్రమోషనల్ మెసేజ్?లు, స్మాల్ వీడియోల రూపంలో వాట్సాప్?లో మెసేజ్?లు పంపిస్తున్నాయి. అందులో ఆఫర్లు, సర్వీస్?లు, డిస్కౌంట్?లు వంటి వాటి గురించి ఉంటాయి. అయితే ఇవి ఎప్పుడైనా ఒకసారి వస్తే పర్వాలేదు. కానీ నెలకు, వారానికి రకరకాల మెసేజ్?లు వస్తుంటాయి. వాటి వల్ల యూజర్లు ఇబ్బంది పడుతుంటారు. అయితే ఈ ప్రాబ్లమ్?కు చెక్ పెట్టాలంటే ఈ టిప్ ఫాలో అవ్వండి. ఏదైనా కంపెనీ నుంచి మెసేజ్ వచ్చినప్పుడు దాన్ని ఓపెన్ చేసి చాట్? రూమ్?కి వెళ్లి, స్టాప్? అని మెసేజ్ సెండ్ చేయాలి. దాంతో ఆ మెసేజ్?లు రావడం ఆగిపోతాయి. అయితే, కొన్ని చాట్?లు అలా ఆగకపోతే వాటిని బ్లాక్ చేయొచ్చు.

# జూబ్లిహిల్స్ ఎన్నికల్లో గుర్తుల చిత్రాలు.. ఎవరెవరెవరికి ఏ గుర్తు ఇచ్చారంటే..?

**హైదరాబాద్ పెన్ పవర్:**పార్టీ గుర్తు అనేది ఓటరుకు కేవలం గుర్తు కాదు.. అది విశ్వాసం, గుర్తింపు, భావోద్వేగం, మానసిక సంకేతం. అలాంటి చిహ్నమే బీఆర్ఎస్‌కి ఇప్పుడు తలనొప్పిగా మారింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల పోలింగ్ దగ్గరపడుతుండగా, ఎన్నికల సంఘం ఇచ్చిన గుర్తుల జాబితా పార్టీకి కష్టాలు తెచ్చిపెట్టింది. ఎన్నికల సంఘం ఈసారి బీఆర్ఎస్ తిరుగుబాటు అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులకు కారు గుర్తును పోలిన చిహ్నాలను కేటాయించింది. రోడ్ రోలర్, చపాతీ రోలర్, టీవీ, సోప్ డిష్, ఫ్రిజ్ వంటి గుర్తులు. వీటిలో చాలా గుర్తులు ఒకే రకమైన ఆకృతిలో ఉండడంతో, సాధారణ ఓటరు కళ్లకు తేడా పెద్దగా కనిపించదు. కారు చిహ్నంతో దశాబ్దాలుగా గెలుపు చవిచూసిన బీఆర్ఎస్‌కి ఇవి కొత్త తలనొప్పి.

### గత ఎన్నికల్లో కూడా ఇదే..

గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇలాంటి పరిస్థితి ఎదురైన సంగతి మరవలేం. హుస్నాబాద్, పటాన్‌చెరు, నాగర్‌కర్నూల్ వంటి నియోజకవర్గాల్లో 'టీవీ', 'ప్రెషర్ కుక్కర్', 'గడియారం' వంటి గుర్తులు కారు గుర్తుతో కన్ఫ్యూజ్ అయ్యి, పార్టీ ఓటు బ్యాంకుకు దెబ్బ కొట్టింది. ఆ అనుభవమే ఇప్పుడు మళ్లీ తలెత్తుతుందేమోనని బీఆర్ఎస్ ఆందోళన చెందుతోంది. పార్టీ నాయకులు ఇప్పటికే ఎన్నికల సంఘం వద్దకు వెళ్లి ఈ గుర్తులను మార్చాలని విజ్ఞప్తి చేశారు. అయితే ఈసారి ఓ చిన్న ఊరటనిచ్చే అంశం ఉంది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (%జుఎవీ%)లో అభ్యర్థుల ఫొటోలు కనిపించనున్నాయి. దీంతో ఓటర్లు అభ్యర్థిని గుర్తించడంలో కొంత సౌలభ్యం ఉంటుంది. కానీ రాజకీయ వ్యూహకర్తల మాటలో, 'సగం సమస్యే తగ్గుతుంది, మొత్తం కాదు.' ఎందుకంటే గ్రామీణ, వృద్ధ ఓటర్లలో చాలా మంది ఇప్పటికీ ఫొటో కంటే గుర్తునే ఆధారంగా ఓటు వేస్తారు.




### విద్యా వంతుల నియోజకవర్గం కాబట్టి తగ్గనున్న సమస్య..

జూబ్లీహిల్స్ ప్రత్యేకత ఏంటంటే.. ఇది సంప్రదాయ బీసీ, మైనారిటీ, మధ్య తరగతి ఓటర్లతో పాటు అధిక విద్యావంతుల ప్రాంతం. ఇక్కడ గుర్తుల గందరగోళం కంటే ఎక్కువగా ప్రభావం చూపేది ప్రతీకాత్మక విశ్వాసం. బీఆర్ఎస్‌కు కారు గుర్తు అనేది కేవలం ఓ చిహ్నం కాదు.. అది 'తెలంగాణ ఉద్యమం'ని గుర్తు చేసే భావోద్వేగం. ఆ గుర్తును పోలిన చిహ్నాల గందరగోళం చేసే ప్రమాదం ఉందని పార్టీ వ్యూహకర్తలు భావిస్తున్నారు.

### కేటాయింపులు సబబు గానే జరిగిందంటున్న ఈసీ..

ఎన్నికల సంఘం తరఫున అధికారులు మాత్రం తాము ఇచ్చిన చిహ్నాలన్నీ 'స్వతంత్ర అభ్యర్థుల స్థాయికి తగినవే' అని చెబుతున్నారు. 'ప్రతి అభ్యర్థికి చిహ్నాల కేటాయింపులో నియమావళి ప్రకారం వ్యవహరించాం. పోలికలుంటే అవి యాదృచ్ఛికం మాత్రమే' అని స్పష్టం చేశారు. అయితే రాజకీయ పర్యవేక్షకుల అభిప్రాయం వేరుగా ఉంది. బీఆర్ఎస్‌కి ఇది ఒక సైకాలజికల్ టెస్ట్. ఎందుకంటే గత ఎన్నికల తర్వాత పార్టీ అనూహ్యంగా పడిపోయింది. ఇప్పుడు తిరిగి నిలబెట్టుకునేందుకు ఆరాట పడుతుంది.

### దశాబ్దాల పాటు గుర్తు..

ఇదే సమయంలో బీజేపీ, కాంగ్రెస్ తమ తమ వ్యూహాలకు మరింత పదును పెడుతున్నాయి. బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి ప్రచారంలోకి దిగగా, కాంగ్రెస్ నుంచి చురుకైన పబ్లిక్ అవుట్‌రిచ్ ప్రోగ్రాములు కొనసాగుతున్నాయి. ప్రజల మధ్య ఉన్న అసంతృప్తిని పునరుద్ధరించుకునేందుకు బీఆర్ఎస్‌కి ఈ ఉపఎన్నిక కీలకం. ఈ నేపథ్యంలో కారు గుర్తుతో పోటీ చేసే బీఆర్ఎస్ అభ్యర్థికి ఇది సాధారణ పోటీ కాదు.. ఒకప్పుడు కారు గుర్తు రాష్ట్ర రాజకీయాలపై పట్టు చూపించింది. ఇప్పుడు అదే గుర్తును పోలిన చిహ్నాల మధ్య తన మానసిక ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడం బీఆర్ఎస్‌కి అతిపెద్ద సవాలుగా మారబోతోంది.

ఎన్నికల సీజన్‌లో ఓటర్లకు ఈ గుర్తుల గందరగోళం హాస్యంగా కనిపించొచ్చు.. కానీ రాజకీయ పర్యవేక్షకులకు ఇది ప్రజాస్వామ్యంలోని లోతైన సమస్య.. ఒక పార్టీ చిహ్నం అంటే ఓటరుతో ఉన్న ఆలోచనాత్మక బంధం. ఆ బంధం గందరగోళంలో కలిసిపోతే, ఆ పార్టీకి అది సాంకేతిక పరాజయమే కాక, మానసిక పతనానికి మొదటి మెట్టుగా మారుతుంది. జూబ్లీహిల్స్ పోరు కేవలం ఓ సీటు గెలుచుకోవడమా.. లేదా ఓ గుర్తు నిలబెట్టుకోవడమా? దీనికి సమాధానం రాబోయే ఓట్ల లెక్కల రోజే చెబుతుంది.

# పాక్ తప్పు భారత్ కు ఊహించని వరమైంది... ఎలాగంటే!

- **ఆపరేషన్ సిందూర్ సమయంలో గురి తప్పిన పాక్ క్షిపణి**
- **పంజాబ్‌లో పడిపోవడంతో స్వాధీనం చేసుకున్న భారత దళాలు**
- **సెల్ఫ్ డిస్ట్రక్ట్ వ్యవస్థ లేకపోవడంతో దొరికిన కీలక టెక్నాలజీ**
- **చైనా తయారీ పీఎల్-15ఈ క్షిపణిపై డీఆర్‌డీవో లోతైన విశ్లేషణ**
- **ఈ రహస్యాలతో మన 'అస్త్ర' క్షిపణిని మరింత బలోపేతం చేసే ప్రయత్నం**
- **భారత వైమానిక దళానికి వ్యూహాత్మకంగా పెరగనున్న ఆధిక్యం**



**హైదరాబాద్ పెన్ పవర్:**రక్షణ రంగంలో పాకిస్థాన్ చేసిన ఒక ఘోర తప్పిదం ఇప్పుడు భారత్‌కు ఊహించని వరంగా మారింది. ఇటీవల జరిగిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్ ప్రయోగించిన చైనా తయారీ పీఎల్-15ఈ అనే అత్యాధునిక క్షిపణి ఒకటి గురితప్పి భారత భూభాగంలో పడిపోయింది. దానిని స్వాధీనం చేసుకున్న భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) శాస్త్రవేత్తలు, ఆ క్షిపణి సాంకేతిక రహస్యాలను విడమరుస్తూ మన అస్త్రాలను మరింత పదును పెడుతున్నారు.

### ఏం జరిగిందంటే?

ఈ ఏడాది మే నెలలో జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో 26 మంది పౌరులను ఉగ్రవాదులు హత్య చేయడంతో, భారత్ ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలు, సైనిక స్థావరాలపై దాడులు నిర్వహించింది. ఈ క్రమంలో ఇరు దేశాల వైమానిక దళాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఆ సమయంలో పాకిస్థాన్ వాయుసేన, భారత యుద్ధవిమానాలను అడ్డుకునేందుకు చైనా నుంచి కొనుగోలు చేసిన పీఎల్-15ఈ క్షిపణులను ప్రయోగించింది. సుమారు 145 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగల ఈ క్షిపణులను జేఎఫ్-17 లేదా జె-10సి ఫైటర్ జెట్ల నుంచి ప్రయోగించి ఉండవచ్చని అంచనా.

అయితే, ఒక క్షిపణి లక్ష్యాన్ని చేరుకోకుండా పంజాబ్‌లోని హోషియార్‌పుర్ జిల్లాలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో కూలిపోయింది. మే 9న దీనిని గుర్తించిన భారత బలగాలు, వెంటనే దాన్ని స్వాధీనం చేసుకుని డీఆర్‌డీవోకు అప్పగించాయి. సాధారణంగా ఇలాంటి అధునాతన క్షిపణులకు శత్రువుల చేతికి చిక్కకుండా స్వీయ నాశన వ్యవస్థ (సెల్ఫ్ డిస్ట్రక్ట్ మెకానిజం) ఉంటుంది. కానీ, ఈ పీఎల్-15ఈ క్షిపణికి ఆ వ్యవస్థ లేకపోవడం భారత్‌కు కలిసొచ్చింది. దీంతో దానిలోని సాంకేతిక పరిజ్ఞానం చెక్కుచెదరకుండా మన శాస్త్రవేత్తల చేతికి చిక్కింది.

### భారత 'అస్త్ర'కు కొత్త బలం

డీఆర్‌డీవో విశ్లేషణలో ఈ చైనా క్షిపణిలో అనేక కీలక సాంకేతిక అంశాలు ఉన్నట్లు తేలింది. ఇందులో ఉండే చిన్నపాటి ఏఈఎస్ఏ రాడార్, శత్రువుల జామింగ్‌ను తట్టుకునే వ్యవస్థ, డ్యుయల్ పల్స్ మోటార్, డేటా లింక్ ఎన్‌క్రిప్షన్ వంటివి భారత క్షిపణి టెక్నాలజీ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడనున్నాయి.

ప్రస్తుతం భారత్ 100 కిలోమీటర్ల పరిధి గల 'అస్త్ర మార్క్-1' క్షిపణులను వినియోగిస్తోంది. ఇప్పుడు 200 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగల 'అస్త్ర మార్క్-2'ను అభివృద్ధి చేస్తోంది. పీఎల్-15ఈ నుంచి సేకరించిన సమాచారంతో మార్క్-2 చోదక వ్యవస్థను, గైడెన్స్ సిస్టమ్‌ను, ఎలక్ట్రానిక్ రక్షణ వ్యవస్థలను మరింత మెరుగుపరచనున్నారు. పాకిస్థాన్ చేసిన ఈ చిన్న పొరపాటు, భవిష్యత్ గగనతల యుద్ధాల్లో భారత వాయుసేనకు చైనా-పాకిస్థాన్‌లపై స్పష్టమైన ఆధిక్యాన్ని అందిస్తుందని రక్షణ రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## రోజూ తీసుకోవాల్సి 8 ముఖ్యమైన విటమిన్లు..వాటి ఆరోగ్య ప్రయోజనాలు




**హైదరాబాద్ పెన్ పవర్:**ఆరోగ్యంగా ఉండాలంటే విటమిన్లు కీలకం. రోగనిరోధక శక్తి కోసం, రోజువారీ కార్యక్రమాలకు శక్తినిస్తాయి.

చర్మం ఆరోగ్యం కోసం, మానసిక స్థితి సమతుల్యత, యాంటీఆక్సిడెంట్లు, రక్తం గడ్డ కట్టాలన్నా, ఎముకలు ఆరోగ్యం కావాలన్నా విటమిన్లు తప్పనిసరి. మనం రోజూ తీసుకొని ఆహారంలో తప్పనిసరిగా ఉండాల్సిన 8 ముఖ్యమైన విటమిన్లు, వాటి ఆరోగ్యప్రయోజనాలను తెలుసుకుందాం.

విటమిన్ ఎ..దృష్టి, చర్మం,రోగనిరోధక శక్తి కోసం – రోజువారీ విటమిన్?ఎ చాలా ముఖ్యం.. ఇది ఎక్కువగా క్యారెట్లలో లభిస్తుంది.

విటమిన్ బి 12.. శక్తి ,నరాల పనితీరు కోసం – మన రోజువారీ ఆహారంలో విటమిన్? బి12 తప్పనిసరిగా ఉండాలి. విటమిన్ బి12 ఎక్కువుగా గుడ్లలో లభిస్తుంది.

విటమిన్ సి..రోగనిరోధక శక్తి,చర్మ ఆరోగ్యం ఉండాలంటే విటమిన్? సి తప్పనిసరిగా – రోజువారీ ఆహారంలో ఉండాలి.నారింజ పండ్లలో, నిమ్మ పండ్లు, ఉసిరిలలో ఎక్కువగా విటమిన్? సి లభిస్తుంది.

విటమిన్ డి..ఎముకలు ,మానసిక స్థితి బాగుండాలంటే విటమిన్?డి తప్పనిసరి. ఇది సూర్యకాంతి (15-20 నిమిషాలు) లభిస్తుంది.

విటమిన్ ఇ..చర్మం ,యాంటీఆక్సిడెంట్ మద్దతు కోసం మనం రోజు తీసుకునే ఫుడ్? ఇది కంపల్సరి ఉండాలి. బాదం పప్పులో విటమిన్? ఇ పుష్కలంగా లభిస్తుంది.

విటమిన్ కె..రక్తం గడ్డకట్టడం ,ఎముకల ఆరోగ్యానికి ఇది చాలా ముఖ్యం. పాలకూర లేదా ఇతర ఆకుకూరల్లో సమృద్ధిగా ఉంటుంది.

విటమిన్ బి 6..మెదడు పనితీరు ,జీవక్రియ కోసం విటమిన్? బి6 బాగా పనిచేస్తుంది. అరటిపండ్లలో ఇది పుష్కలంగా లభిస్తుంది.

విటమిన్ బి 9..కణాల మరమ్మత్తు,పెరుగుదలకు విటమిన్? బి9 బాగా తోడ్పడుతుంది. రోజూ మనం తీసుకునే ఆహారంలో బ్రోకలీ లేదా కాయధాన్యాలను చేర్చుకోవడం ద్వారా విటమిన్? బి9 ను పొం దవ చ్చు.

## అడవి ఏనుగు దెబ్బకు 18 గంటలుగా నిలిచిన వాహనాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** కేరళలో ప్రయాణికులకు భయానక అనుభవం ఎదురైంది. అటవీ మార్గంలో వెళుతున్న వాహనాలను ఓ ఏనుగు అడ్డగించింది. ఒక చెట్టును పెకిలించి రోడ్డుకు అడ్డంగా పడేసి ఆ పక్కనే నిలుచుంది. ఎంతకూ ఆ ఏనుగు అక్కడి నుంచి కదలకపోవడంతో అంతర్రాష్ట్ర రహదారిపై సుమారు 18 గంటల పాటు వందలాది వాహనాలు నిలిచిపోయాయి. కేరళలోని పాలక్కాడ్ జిల్లాలో అతిరప్పిల్లి–మలక్కప్పర రహదారిపై ఈ సంఘటన చోటుచేసుకుంది. స్థానికంగా అలజడి సృష్టించే 'కబాలి' ఏనుగు ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో రోడ్డుపైకి వచ్చింది. రోడ్డుకు అడ్డంగా ఒక చెట్టును పడేసి తినసాగింది.వాహనదారుల సమాచారంతో అటవీశాఖ సిబ్బంది అక్కడకు చేరుకుని ఏనుగును తరిమేందుకు ప్రయత్నించారు. అయితే, వారిపై అది దాడి చేయడంతో తృటిలో తప్పించుకున్నారు. చివరకు సోమవారం ఉదయం 7 గంటలకు ఆ ఏనుగు తనకు తానుగా అడవిలోకి వెళ్లిపోయింది. దీంతో 18 గంటలపాటు నిరీక్షించిన వాహనాలు నెమ్మదిగా కదిలాయి. కాగా, ఈ ఏనుగు వల్ల వాహనాల్లో చిక్కుకుపోయిన వ్యక్తులు, టూరిస్టులు ఆహారం, నీరు లేక ఇబ్బందులకు గురయ్యారు.

## గోల్డ్, డైమండ్స్ తో బైక్.. ధర తెలిస్తే షాక్..




**హైదరాబాద్ పెన్ పవర్:** బైక్స్ అంటే ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి? ప్రధానంగా కుర్రకారైతే కారు కంటే స్పోర్ట్స్ బైకే ముద్దని అంటుంటారు. సరైన సౌండ్ చేసుకుంటూ, రోడ్లపై రయ్ రయ్ మని దూసుకుపోతుంటే ఆ మజానే వేరని చెబుతుంటారు. కొంతమంది కాస్ట్లీ బైక్స్ కొనుక్కోలేక, మామూలు బైకులనే రీమోడల్ చేయించుకుని మురిసిపోతుంటారు! ఈ క్రమంలో తాజాగా బంగారం, వజ్రాలతో చేసిన బైక్ తెరపైకి వచ్చింది.అవును... బైక్స్ అంటే కొంతమందికి అవసరం, మరికొంతమందికి ఇష్టం, ఇంకొతమందికి మాత్రం పిచ్చి! వారిలో కొంతమంది సరైన స్పోర్ట్స్ బైక్ కొనుక్కోలేకపోయినా.. అది కనిపించినా సరే చూసి మురిసిపోతుంటారు, దాని పక్కన నిలబడి ఫోటోలు తీసుకుంటారు. అవకాశం దొరికితే ఓ రైడ్ వేసి సంబరపడిపోతారు. ఈ క్రమంలో బంగారంతో చేసి, వజ్రాలతో పొదగబడిన బైక్ దర్శనమిచ్చింది.ఇటీవల దుబాయ్ లో జరిగిన ఒక మోటార్ ఈవెంట్ లో హయాబుసా బైక్ కనిపించింది. ఇందులో వింతేముంది అనుకుంటే పొరబడినట్లే. ఈ బైకులో చాలా వరకు గోల్డ్ బాడీవర్క్ ఉండగా.. పలు చోట్ల వజ్రాలను కూడా ఉపయోగించారు. బోల్టులు కూడా బంగారమే కావడం గమనార్హం. అయితే ఈ బైకుకు వేసిన గోల్డ్ లీఫ్ పెయింట్ కోసమే ఏకంగా రూ. 13.3 లక్షలు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది.దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సాధారణంగా సుజుకి హయబుసా ధర కొంత ఎక్కువగానే ఉంటుంది.. పైగా ఈ బైకును బంగారంతో తయారు చేస్తే.. దాని ధర ఇంకెంత ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ క్రమంలో ఈ బైకును చూసిన వారంతా ధర కొంత ఎక్కువగానే ఉందని భావించినా అసలు ధర తెలిశాక షాక్ అవుతున్నారు.

ఈ బైక్ ధర అక్షరాలా రూ.1.67 కోట్లు అని తెలుస్తోంది. 400 హార్స్ పవర్ ఇంజిన్ తో ఉన్న ఈ బైక్ ఆటోమొబైల్ ఔత్సాహికులను తెగ ఆకట్టుకుంటోంది. అంతే కాకుండా దీని వెనుక టైరు పరిమాణంలో బుగట్టి కారు కంటే పెద్దదిగా ఉన్నట్టు కనబడుతోంది! మరి ఇంత స్పెషల్ బైక్ పై మీరూ ఓ లుక్కేయండి!

## తెలంగాణలో నవంబరు 3 నుంచి ప్రైవేట్ కళాశాలల బంద్!


- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ప్రైవేట్ కాలేజీల ఆందోళన
- నవంబర్ 3 నుంచి నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చిన సమాఖ్య
- ప్రభుత్వం నుంచి రూ. 900 కోట్లు రావాల్సి ఉందని వెల్లడి
- నవంబర్ 1 లోగా బకాయిలు చెల్లించాలని ప్రభుత్వానికి డెడ్‌లైన్
- మంత్రులు పట్టించుకోవడం లేదన్న సమాఖ్య ఛైర్మన్ రమేశ్ బాబు
- బకాయిలు చెల్లించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిక



**హైదరాబాద్ పెన్ పవర్:**ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణలోని ప్రైవేట్ విద్యాసంస్థలు ఆందోళన బాట పట్టాయి. ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ. 900 కోట్ల బకాయిలను నవంబర్ 1వ తేదీలోగా చెల్లించకపోతే, నవంబర్ 3 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఇంజినీరింగ్, ఇతర వృత్తి విద్యా కళాశాలలను నిరవధికంగా మూసివేస్తామని తెలంగాణ ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య (%ఖీఎజు×%) స్పష్టం చేసింది. ఈ మేరకు సమాఖ్య ఛైర్మన్ ఎన్. రమేశ్ బాబు ఆదివారం హైదరాబాద్‌లో మీడియాకు వివరాలు వెల్లడించారు.ప్రభుత్వం తమకు మొత్తం రూ. 1200 కోట్ల ఫీజు బకాయిలు ఉండగా, ఇప్పటివరకు కేవలం రూ. 300 కోట్లు మాత్రమే విడుదల చేసిందని రమేశ్ బాబు తెలిపారు. మిగిలిన రూ. 900 కోట్లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. "ప్రభుత్వం నుంచి మాకు ఎలాంటి సహకారం అందడం లేదు. మంత్రులు కూడా మా సమస్యలను పట్టించుకోవడం లేదు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బకాయిలు చెల్లించకపోతే కాలేజీలను నడపడం కష్టమని, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.తమ ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని రమేశ్ బాబు హెచ్చరించారు. ప్రభుత్వ వైఖరిలో మార్పు రాకపోతే నవంబర్ 10వ తేదీన సుమారు 2 లక్షల మందితో భారీ సమావేశం నిర్వహిస్తామని ప్రకటించారు. విచారణల పేరుతో ప్రభుత్వం తమను భయపెట్టాలని చూస్తోందని, పోలీసులను పంపితే ఒక్కరిని కూడా కాలేజీ ప్రాంగణంలోకి అనుమతించబోమని ఆయన తేల్చిచెప్పారు.

## విద్యార్థిని వాట్సాప్, ఫొటో గ్యాలరీ చెక్ చేసిన ప్రిన్సిపాల్ పై వేటు

- స్కూల్‌కు ఫోన్ తెచ్చిన విద్యార్థినిపై ప్రిన్సిపాల్ చర్య
- అమ్మాయి ఫోన్ లాక్కొని వాట్సాప్, గ్యాలరీ చెక్
- విద్యార్థిని గోప్యతకు భంగం కలిగించారని తల్లిదండ్రుల ఆందోళన
- విద్యాశాఖకు ఫిర్యాదు చేయడంతో విచారణకు ఆదేశం
- విచారణలో తప్పు అంగీకరించిన ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేసిన అధికారులు




**హైదరాబాద్ పెన్ పవర్:**పాఠశాలకు ఫోన్ తీసుకొచ్చిన ఓ విద్యార్థిని పట్ల అనుచితంగా ప్రవర్తించిన ప్రిన్సిపాల్‌పై రాజస్థాన్ విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకున్నారు. విద్యార్థిని వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించారనే ఆరోపణలతో జోధ్‌పూర్‌లోని ఓ ప్రభుత్వ పాఠశాల యాక్టింగ్ ప్రిన్సిపాల్‌ను శనివారం సస్పెండ్ చేశారు.

వివరాల్లోకి వెళితే, జోధ్‌పూర్‌లోని పీఎం శ్రీ మహాత్మా గాంధీ ప్రభుత్వ పాఠశాలలో 11వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని శనివారం స్కూల్‌కు మొబైల్ ఫోన్ తీసుకొచ్చింది. ఈ విషయం గమనించిన యాక్టింగ్ ప్రిన్సిపాల్ షకీల్ అహ్మద్, ఆమె నుంచి ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఫోన్ లాక్ తీసి, అందులోని వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలతో పాటు కాల్ వివరాలు, గ్యాలరీని కూడా తనిఖీ చేశారు. అంతేకాకుండా, క్లాసులో ఆమె పక్కన కూర్చునే అబ్బాయి గురించి కూడా ప్రశ్నించినట్లు ఆరోపణలు వచ్చాయి.

ఈ ఘటనతో తీవ్ర మనస్తాపానికి గురైన విద్యార్థిని, విషయాన్ని తన తల్లిదండ్రులకు తెలియజేసింది. వెంటనే పాఠశాలకు చేరుకున్న కుటుంబసభ్యులు, ప్రిన్సిపాల్ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. ఫోన్‌లో ఏవైనా వ్యక్తిగత వివరాలు ఉంటే ప్రిన్సిపాల్ వాటిని దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందని ఆరోపిస్తూ విద్యాశాఖకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తల్లిదండ్రుల ఫిర్యాదుతో ఉన్నతాధికారులు వెంటనే స్పందించి విచారణకు ఆదేశించారు. విచారణలో ప్రిన్సిపాల్ షకీల్ అహ్మద్ తన తప్పును అంగీకరించారు. పాఠశాలలో పరీక్షలు జరుగుతున్నందున, విద్యార్థిని రీల్స్ ఏమైనా రికార్డ్ చేసిందేమోననే అనుమానంతోనే ఫోన్ చెక్ చేశానని తన రాతపూర్వక వాంగ్మూలంలో పేర్కొన్నారు. అయితే, ఆయన చర్య విద్యార్థిని గోప్యతకు భంగం కలిగించడమేనని నిర్ధారించిన సెకండరీ ఎడ్యుకేషన్ డైరెక్టర్, తక్షణమే సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు.

# బీఆర్ఎస్ మీద కాంగ్రెస్ ధీమా చాలానే సుమా !

**హైదరాబాద్ పెన్ పవర్:**రాజకీయాల్లో ఫలానా పార్టీని క్లోజ్ చేస్తాం, వారి రాజకీయానికి ఇదే చివరి అంకం. ఇక కథ సరి, ఆ చాప్టర్ ఇక ఎండ్ ఇలా చాలా అంటూంటారు, జనాలు వింటూంటారు. అనేది ప్రత్యర్ధులు, అయితే ఎవరికి అంతం చేయాలో ఓటర్లు అనబడే జనాల చేతిలో ఉంటుంది. ప్రజలు కూడా నచ్చని పార్టీలకు ఒక అయిదేళ్ళకూ పదేళ్ళలో పక్కన పెట్టారు అనుకుందాం. అంత మాత్రం చేత క్లోజ్ అయినట్లేనా. కానే కాదని చరిత్ర చెబుతోంది. 14 ఏళ్ళు అధికారానికి దూరంగా ఉన్న డీఎంకే కానీ 10 ఏళ్ళు విపక్షంలో ఉన్న టీడీపీ స్టోరీ కానీ అదే చెబుతోంది. మరి ఇవన్నీ తెలిసి బీఆర్ఎస్ క్లోజ్ అని అంటున్నారు అంటే అది కేవలం ఎన్నికల ప్రచారంలో వ్యూహంలో భాగమే అనుకోవాలా అంటే ముందు ఎవరు అన్నారూ ఏమా మ్యాటర్ అన్నది తెలుసుకోవాలి కదా.



**జూబ్లీ తీర్పుతో అలా :**

జూబ్లీ హిల్స్ సీటుకు ఉప ఎన్నిక ప్రస్తుతం జరుగుతోంది. అటూ ఇటూ మాటలు తూటాలుగా దూసుకుని వస్తున్నాయి. అధికార కాంగ్రెస్ అయితే బీఆర్ఎస్ మీద గట్టిగానే విమర్శలు చేస్తోంది. తాజాగా సీనియర్ మంత్రి అయిన తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ తీర్పుతో బీఆర్ఎస్ ఇక ఉండదని సంచలన వ్యాఖ్యలు చేశారు. జూబ్లీ తీర్పు గులాబీ పార్టీకి గట్టి దెబ్బ అవుతుందని అన్నారు. ఆ విధంగా కాంగ్రెస్ క్యాడర్ పనిచేస్తే జనాలలో కాంగ్రెస్ గురించి చెబితే అద్భుత విజయం సొంతం అవుతుందని అన్నారు.

**చరమగీతమే :**

ఒకే ఒక్క ఉప ఎన్నికతో గులాబీ పార్టీకి చరమ గీతం పాడబోతున్నామని తుమ్మల అంటున్నారు. బీఆర్ఎస్ ని రాజకీయంగా సమాధి చేయాలని ఆయన పిలుపు ఇచ్చారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా విధ్వంసానికి గురి అయింది అని ఆయన ఫైర్ అయ్యారు. బీఆర్ ఎస్ పాలన అంటే అవినీతి అణచివేత అని ఆయన ఫైర్ అయ్యారు మళ్ళీ అలాంటి పార్టీకి ప్రజలు అవకాశం ఇచ్చేది లేదని కూడా అన్నారు.

**తప్పుడు వార్తలే :**

బీఆర్ఎస్ తప్పుడు వార్తలను వండి వారుస్తోందని వాటిని ఎవరూ నమ్మరాదని మరో మంత్రి జూపల్లి కృష్ణారావు అంటున్నారు. లక్షల కోట్లు అప్పు చేసి తెలంగాణాను అప్పుల కుప్పగా కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ చేసింది అని ఆయన విమర్శించారు. ఆ వడ్డీల భారం కాంగ్రెస్ ప్రభుత్వం మీద మోపారని ఆయన అన్నారు. అయినా సరే సంక్షేమం ఎక్కడా ఆపకుండా తాము పనిచేస్తున్నామని అన్నారు. రానున్న మూడేళ్ళే కాదు మరో అయిదేళ్ళూ కాంగ్రెస్ పార్టీనే జనాలు ఎన్నుకుంటారని బీఆర్ఎస్ వి ఆశలే తప్ప జరిగేది లేదని జనాలు ఆ పార్టీని నెగ్గించేది లేదని మంత్రి ధీమాగా చెప్పారు.

**ఉప ఎన్నిక కొలమానమా :**

మొత్తం మీద చూస్తే కాంగ్రెస్ లో గెలుపు ఉత్సాహం కనిపిస్తోంది. అధికారం చేతిలో ఉంది. సమర్ధుడైన అభ్యర్ధినే బరిలోకి దించారు. సాధారణంగా ప్రజలు అధికారంలో ఉన్న పార్టీకే ఉప ఎన్నికల్లో పట్టం కడతారు. మరీ తారస్థాయిలో వ్యతిరేకత వస్తే తప్ప అదే జరుగుతుంది. ఇంకో వైపు చూస్తే గట్టిగా రెండేళ్ళు మాత్రమే రేవంత్ రెడ్డి పాలనను జనాలు చూశారు. అందువల్ల ఇంకా చేయాల్సింది ఉంది, జనాలకు ఆ ఆశలు అలాగే ఉంటాయి. కాబట్టి కాంగ్రెస్ గెలవవచ్చు అనుకున్నా బీఆర్ఎస్ కి ఇవే చివరి ఎన్నికలు ఇక్కడితో శాశ్వతంగా క్లోజ్ అంటే మాత్రం ఆలోచించాల్సిందే అంటున్నారు. ఉప ఎన్నికలే ప్రమాణం అయితే అక్కడ గెలిచిన పార్టీలు అసలు ఎన్నికల్లో ఓటమి చెందిన సందర్భాలు కూడా ఉన్నాయని గుర్తు చేస్తున్నారు.

# రేవంత్ జాగ్రత్త అంటున్న హితుడు

**హైదరాబాద్ పెన్ పవర్:**హితుడా అని దాన వీర శూర కర్ణ లో ఒక డైలాగ్ ఉంటుంది. తన మిత్రుడు కర్ణుడిని ఉద్దేశించి తరచూ సుయోధనుడు అలా అప్యాయానురాగాలతో సంభోదిస్తూ ఉంటారు. అయితే రాజకీయాల్లో హితులు సన్నిహితులు ఉంటారా ఉంటే ఎంతవరకూ ఉంటారు అన్నది కూడా ఒక కీలకమైన మౌలికమైన ప్రశ్న. జవాబు మాత్రం దొరకదు. ఇక అవసరాలే హితులను సమకూర్చిపెడుతూ ఉంటాయి. పోనీ టెంపరరీగా అయినా హితులు కొందరు దొరికితే మంచిదే. అయితే వారు ఇచ్చే సూచనలు ఎంతవరకూ పాటించాలి ఏమిటి అన్నది ఆయా రాజకీయ అధిపతుల మీద ఆధారపడి ఉంటుంది.



**తుస్సుమన్న ప్రచారం :**

ఈ మధ్యకాలంలోనే తెలంగాణా రాజకీయాల్లో ఒక ప్రచారం పెద్ద ఎత్తున సాగింది. అది ఏంటి అంటే ఏకంగా ఏఐసీసీ ప్రెసిడెంట్ ఖర్గే రేవంత్ సర్కార్ మీద తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు అని. తనను కలవడానికి వచ్చిన కొందరు తెలంగాణా కాంగ్రెస్ నేతలతో ఆయన పాలన తీరు మీద ఒకింత విమర్శలు చేశారు అని ప్రచారం అయితే పీక్స్ లో సాగింది. అయితే అందులో ఎంత నిజం ఉందో తెలియదు కానీ దానిని ప్రత్యర్ధులు బాగానే వాడేసుకున్నారు. తెగ వైరల్ చేశారు. తీరా చూస్తే చివరికి అది ఫేక్ అని తేలిపోయింది అని అంటున్నారు అయితే ఈలోగా దాని మీద సీఎం వైపు నుంచి పెద్దగా కౌంటర్లు లేకపోవడంతో అది జనంలోకి బాగా వెళ్ళి వైరల్ అయి జరగాల్సిన నష్టం వాటిల్లింది.

**రెండేళ్ళ సీఎం గా :**

రేవంత్ రెడ్డి ఈ డిసెంబర్ తో తెలంగాణాకు రెండేళ్ళ సీఎం గా తన పదవీ కాలాన్ని పూర్తి చేస్తారు. ఆయన చేతిలో ఇంకా మూడేళ్ళ పాలన ఉంది. అయితే కాంగ్రెస్ అన్నది ఒక మహా సముద్రం. అందులో సొంత వారే కొన్ని సార్లు ప్రత్యర్ధులుగా ఉంటారు, వారిని తట్టుకోవాలి. అదే సమయంలో ఎటూ బయట ప్రతిపక్షాలు ఉంటాయి, వారితోనూ పోరాటం చేయాలి. ఇదంతా వ్యూహాత్మకంగా చేయాల్సిందే ఈ విషయంలో ఎప్పటికి ఏది చేయాలో అలా చేస్తూ పోవాలి. అంతే కాదు తగిన విధంగా కనుక అడుగులు వేయకపోతే ఇబ్బందులు అవుతాయి. అదే మీడియా హితుడు రేవంత్ రెడ్డికి హిత బోధ చేయడం మీదనే చర్చ సాగుతోంది.

**కాంగ్రెస్ అంటేనే :**

కాంగ్రెస్ పార్టీలో ఎపుడేమి జరుగుతుందో ఎవరికీ తెలియదు అంటారు. గతంలో వెనక్కి వెళ్తే వైఎస్సార్ అయిదేళ్ళ పాటు ఉమ్మడి ఏపీకి సీఎం గా చేశారు. ఆయన విషయంలో కూడా స్వపక్షీయులు వెళ్ళి పెద్ద ఎత్తున ఢిల్లీ స్థాయిలో పెద్దలకు చెప్పాల్సింది చెప్పారని అంటారు. కాంగ్రెస్ లో ఎవరికి ఎపుడు రాజయోగం ఉంటుందో ఎపుడు రాజదండం ఎవరి చేతి నుంచి జారుతుందో తెలియదు అంటారు. అందుకే హితుడుగా మారిన ఆ మీడియా పెద్దాయన రేవంత్ రెడ్డికి జాగ్రత్తలు చెబుతూ చాలానే తన మీడియా ద్వారా రాశారని అంటున్నారు. ఇంతకీ రేవంత్ రెడ్డికి ఆ తరహా ఇబ్బందులు ఉన్నాయా అంటే ఏమో రాజకీయం లో ఏదీ అంచనా వేయడం బహు కష్టమని అంటున్నారు సో హితుడి పలుకుల వెనక ఏముందో చూసుకుంటూ దానికి రాజకీయ అనువాదం చేసుకోవడమే అంటున్నారు.